సూర్య
శనివారం25
నవంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

## వచ్చే ఏడాది జనవరి చివరికల్లా

# టిడ్కో గృహాల పంపిణీ

- టిడ్కో గృహాల పంపిణీపై అధికారులతో సమీక్ష
- ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించిన ఎంపీ ఆదాల



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల పరిధిలో టిడ్కో గృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి వచ్చే ఏడాది జనవరి చివరకల్లా లబ్ధిదారులకు అందజేసే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. మేయర్ స్రవంతి జయవర్ధన్, కమిషనర్ వికాస్ మర్మత్ లతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు . ఈ సందర్భంగా ఎం.పీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఎంపీ, మేయర్ ల సూచనల మేరకు టిడ్కో గృహ సముదాయాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, లబ్ధిదారులకు త్వరితగతిన అందజేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతులు లేని కట్టడాలను సచివాలయాల వారీగా గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలోని గుర్తించిన రోడ్ల మరమ్మతు పనులను చేపట్టి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలియజేశారు. నెల్లూరు నగర మేయర్ గా రెండు సంవత్సరాలు పదవీకాలాని పూర్తి చేసుకున్న సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం ఆవరణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేక్ ను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కట్ చేశారు. మేయర్ గా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మేయర్ పొట్లూరి స్రవంతిని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు. అనంతరం విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కేకును కట్ చేసి మేయర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.(ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ వివిధ పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**తిరుపతి జిల్లా నాయుడుపేట (మేజర్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, శ్రీ చెంగాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించిన విధానాన్ని మరియు ఆ కార్యక్రమంలో ప్రజలతో మమేకమైన తీరును గురించి జగన్మోహన్ రెడ్డికి వివరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో సాధించాల్సిన విజయాన్ని మరియు రాబట్టవలసిన మెజార్టీని గురించి దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలలో తిరుగుతూ ప్రజల అవసరాలను గమనించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యకు ఆదేశించారు.

# శ్రీసిటీని సందర్శించిన కేంద్ర అదనపు కార్యదర్శి



**తడ మేజర్ న్యూస్ :** కేంద్ర వాణిజ్యం %ఐ% పరిశ్రమల ప్రమోషన్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డి.బాలమురుగన్ శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పరిశ్రమలకు అందిస్తున్న పలు సౌకర్యాలు, సుస్థిరత చర్యలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యకలాపాలు తదితర శ్రీసిటీ ప్రత్యేకతలు గురించి ఆయనకు

మిగతా 2లో


# వాకాడు వద్ద స్వర్ణముఖిలో జలకళ



**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడు వద్ద స్వర్ణముఖ నదిలో చాలా రోజుల తర్వాత జలకల వచ్చింది గత నాలుగు ఐదు రోజులుగా ఓ మోస్తరుగా వర్షాలు పడడంతో వరద నీరు చేరుకుంటున్నది. దీంతో వరద ప్రవాహం నదిలో ఉరకలేస్తుంది ఉంది. స్వర్ణముకి బ్యారేజీ లోతట్టు ప్రాంతంలో పూర్తిస్థాయిలో బ్యారేజ్ లోకి జలాలు ఉన్నట్లు స్వర్ణముఖి బ్యారేజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బారావు తెలియజేశారు వరద నీటిని తూపిలి సరఫరా కాలువ ద్వారా మ్యారేజ్ రాయకట్టు పరిధిలోని పది చెరువులకు గురువారం నుండి స్వర్ణముఖి జలాలను చెరువులకు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. నదిలోకి వరద ప్రవాహం తీవ్రత ఎక్కువైతే పరిస్థితులు బట్టి దిగు భాగానికి జలాలు విడుదల చేయడం జరుగుతుందని, నదీ ప్రవాహ దిగువ భాగం ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలని కోరారు.స్వర్ణముఖి ఆయకట్టు పరిధిలోని అన్ని చెరువులకు జలాలు విడుదల చేస్తామన్నారు.

# జిల్లా వరప్రసాదిని సోమశిల జలాశయం

- డ్యామేజిలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం
- నిలిచిపోయిన మరమ్మత్తులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** జిల్లా వరప్రసాదిని, రైతులపాలిట ఆధునిక దేవాలయం, నెల్లూరు జిల్లారైతులకు సాగునీరు, ప్రకాశం జిల్లాకు సాగునీరు, తమిళనాడుకు తాగునీరందిస్తున్న సోమశిల ప్రాజెక్టు భద్రతపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సర్వత్రా విమర్శిస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని

మిగతా 2లో

# జిల్లా వరప్రసాదిని సోమశిల జలాశయం

అనంతసాగరం మండలంలో ఉన్న సోమశిల జలాశయాన్ని ఇటీవల నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పరిశీలించారు. రెండేళ్ళ క్రితం వరదలకు సోమశిల జలాశయం ముంగిట ఆఫ్రాన్ పూర్తిగా దెబ్బతిన్నది. ప్రభుత్వం అక్కడి డ్యామేజిల గురించి సక్రమంగా పట్టించుకొనకపోగా మళ్ళీ గత ఏడాది కూడా భారీ వర్షాలు కురవడం, ఈదపా గత 3రోజులుగా ఓమోస్తరు వర్షం కురుస్తుండడంతో మరింతగా పగుళ్ళు పెరుగుతాయని, ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడిందని శ్రీధర్ పేర్కొన్నారు. సోమశిల, కండలేరు జలాశయాలు, నెల్లూరు, సంగం బ్యారేజిలు, కనిగిరి,సర్వేపల్లి రిజర్వాయర్లు తదితరాల్లో దాదాపు180టిఎంసిల నీటిని రైతులకు అందించే పరిస్థితి కాగా అందుకు కీలకం సోమశిల ప్రాజెక్టు అని , ఇంతటి ప్రాధాన్యత కలిగిన సోమశిల జలాశయం వద్ద 2021 నవంబరులో తుఫాన్లు, వరదల సమయంలో ముందుభాగాన పలు దిమ్మెలు, కాలువలు తదితరాలు దెబ్బతిన్నాయని, 20నుండి30అడుగుల గోతులు పడ్డాయని, ఈవిషయయమై తాను అప్పట్లో పర్యటించి పరిశీలించి తమ పార్టీ అధినేత ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళామని, ప్రాజెక్ట్ కమిటీ పర్యటించి పరిశీలించి నివేదిక కూడా ప్రభుత్వానికి ఇచ్చారని శ్రీధర్ పేర్కొన్నారు. దెబ్బతిన్న వాటికి అత్యవసరంగా మరమ్మత్తులు చేయకుంటే తీవ్ర నష్టంవాటిల్లే ప్రమాదం ఉందని , జలాశయం ముంగిట పెద్ద గోతులు ఏర్పడితే జలాశయపునాదులకు దెబ్బతగిలే పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు,చిత్తూరు,ప్రకాశం జిల్లాల సాగునీరు, తమిళనాడుకు తాగునీరు అవసరాలు తీరుస్తున్న అత్యంత ప్రాధ్యాన కలిగిన, ప్రయోజనకరమైన ప్రాజెక్టు అని, అలాంటి ప్రాజెక్టు వద్ద డ్యామేజిలు జరిగి రెండేళ్ళు కాగా ప్రభుత్వం ఏడాదిపాటు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించి గత సంవత్సరం మరమ్మత్తులకు 110కోట్లు రూపాయల నిధులు మంజూరు చేసింది. అయితే కాంట్రాక్టర్ 30నుండి35 శాతం పనులుచేయగా దాదాపు 22కోట్ల రూపాయలు బిల్లుల పెండింగ్ పడడంతో పనులు నిలిపివేశారు. ఇక నాటినుండి నేటివరకు పనులు పున:ప్రారంభం కాలేదు. ఇలాంటి ప్రాధాన్యతగల ప్రాజెక్టుల పట్ల పాలకుల చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తుందని పలువురు విమర్శిస్తుండగా మళ్ళీ బారీ వర్షాలు కురిస్తే సోమశిల జలాశయ భద్రత ప్రశ్నార్ధకంగా ఉంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. డౌన్‌స్ట్రీమ్ పనుల్లో ప్రధానంగా డైవర్షన్‌కెనాల్(11,12గేట్టు ఉన్న కాలువ) వరదలకు దెబ్బతినగా డివైడింగ్‌వాల్ పనులు తొలిగా పూర్తిచేయాలని అధికారులు ఆదేశించినా కాంట్రాక్టర్ ఆదిశగా పనులు చేయలేదు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమశిలకు విచ్చేసిన



స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి ఈపనుల విషయం 4నెలల క్రితం అక్కడి ప్రజలు తీసుకెళ్ళగా. ప్రభుత్వంతో మాట్లాడి అక్టోబర్, జూనవంబరునెలల్గోగా పూర్తిచేఊయిస్తామని హామీ ఇచ్చారని అక్కడివారు చెబుతున్నారు. కాగా వారం క్రితం విక్రమ్‌రెడ్డి సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసినపుడు ఈ సోమశిల డ్యామేజిల మరమ్మత్తుల గురించి వివరించారు. ప్రతిఏటా నవంబరు నెలలో వరదలు సంభవించడం, పైతట్టు ప్రాంతాల నుండి అధికంగా నీరు జలాయానికి చేరడం, అధికమైతే పెన్నానదికి , ఉత్తర,దక్షిణ కాలువలకు విడుదల చేయడం జరుగుతుంది. ఈదపా తీవ్ర వర్షాభావం కాగా జలాశయంలో తక్కువగా నీరు ఉండడం, వదరనీరు వచ్చే పరిస్థితి లేకపోగా తాజాగా 3రోజులుగా వర్షం ఓమోస్తరుగా కురుస్తుండడం, భారీ వర్షాలు అంటూ వాతావరణశాస్త్రవేత్తలు హెచ్చరిస్తుండడంతో మళ్ళీ సోమశిల జలాశయం ముంగిట దెబ్బతిన్న ప్రాంతంలో ప్రమాదకరపరిస్థితి ఏర్పడుతుందా అనే సందేహం పలువురిలో కలుగుతోంది. వెంటనే నిలిచిన పనులు పున:ప్రారంభించకుంటే నెల్లూరు నగరం, నదీపరీవాహక ప్రాంతాలకు పెనుప్రమాదకర పరిస్థితులు ఉంటాయని జనాలు అభిప్రాయపడుతున్నారు. జిల్లా రైతాంగానికి ఆయువుపట్టుగా ఉన్న సోమశిల జలాశయాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు సత్వరమే నిధులు కేటాయించి బిల్లులు చెల్లించి మరమ్మత్తులు జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు..

## గిరిజనుల కంటి వెలుగు వెన్నెలకంటి- సామజిక వేత్త . మాలకొండ రెడ్డి

**కావలి మేజన్ న్యూస్** :కావలి పట్టణంలో శుక్రవారంగిరిజనుల కంటి వెలుగు వెన్నెలకంటి రాఘవయ్య అని ప్రముఖ సామజిక ఉద్యమ కార్యకర్త యం.మాలకొండారెడ్డి తెలిపారు. ముసునూరు గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఆవరణ లో స్వాతంత్ర సమర యేధుడు, పద్మభూషణ్ వెన్నెల కంటి రాఘవయ్య 42 వ వర్దంతి సందర్భము గా అయన చిత్ర పటానికి పూలమాల తో నివాళి అర్పించారు .మాలకొండారెడ్డి మాట్లాడుతూ వెన్నెలకంటి రాఘవయ్య నెల్లూరు జిల్లా లో జన్మించి ఉన్నత విద్య ను అభ్యసించి దేశ స్వాతంత్రము కోసం పోరాడి జైలు జీవితం అనుభవించాడు. గిరిజనుల జీవితాలలో వెలుగు నింపాలని జీవితాంతం వారికోసం పనిచేసి గిరిజనుల కంటి వెలుగు వెన్నెలకంటి రాఘవయ్య గా ప్రక్యాతి గావించారు . గిరిజనులో సంచార వృతి విడ నాడి, గిరిజనుల కాలని లో గౌరవం గా జీవించే విధము గా వారిలో మార్పు తెచ్చినారు.ఇప్పటికైనా యానాది జాతి లో




చైతన్యం నింపి వారి అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు ,అధికారులు నిరంతరం కృషి చేయాలని కోరారు .అయన 1981 నవంబర్ 24 న మరణించినారు అని తెలిపారు . ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.వి. సుబ్బమ్మ ,ఉపాధ్యాయులు మరియు విధ్యార్ధులు పాల్గొన్నారు .

## టిడిపి హయాంలోనే కృష్ణపట్నం మత్స్యకార గ్రామాలు అభివృద్ధి.

### మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

**ముత్తుకూరు నవంబర్ 24( మేజర్ న్యూస్)** గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కృష్ణపట్నం గ్రామపంచాయతీ పరిధిలో మత్స్యకార గ్రామాల అభివృద్ధి చెందాయని మత్స్యకార కుటుంబాలకు ఎంతో సాయం చేశామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం అర్కాటి పాలెం, రాంనగర్ గ్రామాల్లో బాబుష్యూరిటి , భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుయేకొల్లు కోదండ రామయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా మత్స్యకారులు సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ నేపథ్యంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు ఈ గ్రామాలకు అందించిన సంక్షేమ పథకాలు , అభివృద్ధిని సమగ్రంగా వివరించి తెలియపరిచారు. అనేక సంక్షేమ పథకాలు అందించామని ఈ విషయాన్ని మత్స్యకారులు గుర్తుకు తెచ్చుకోవాలని మాజీ మంత్రి సోమిరెడ్డి పిలుపునిచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం మొదటి విడత మేనిఫెస్టో విడుదల చేసిందని మాజీ మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే కావాలంటూ ఆ పార్టీ నాయకులు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని చేస్తున్నారనిఇది హాస్యాస్పదంగా



ఉందని మాజీ మంత్రి విమర్శించారు. మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ వస్తే ఏమవుతుందని మాజీ మంత్రి సోమిరెడ్డి గ్రామస్తులను ప్రశ్నించగా ధరలు పెరిగిపోతున్నాయంటూ సమాధానం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి సురేంద్ర, పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ శర్మ, విష్ణువర్ధన్ రావు ,తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, పార్టీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున యాదవ్, తెలుగు యువత కమిటీ నాయకులు దండు శ్రీనివాసులు, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు రాగాల శివకృష్ణ, జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు, తోటపల్లి గూడూరు మండల పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన కేంద్ర అదనపు కార్యదర్శి



వివరించారు. ఎంతో ఆసక్తితో శ్రీసిటీ గురించిన వివిధ అంశాలపై బాలమ ురుగన్ ఆరా తీశారు. చర్చల అనంతరం పారిశ్రామికవాడ పరిసరాలను ఆయన సందర్శించారు. శ్రీసిటీ అద్భుతమైన మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సామాజిక ఆర్థిక పురోగతిని ప్రోత్సహిస్తూ, పర్యావరణ ప్రమాణాలను పాటిస్తూ సుస్థిరత లక్ష్యంగా పయనిస్తున్న శ్రీసిటీ ప్రగతిని ఆయన ప్రశంసించారు. బాలమురుగన్ సందర్శన తమకు చాలా ముఖ్యమైనది అంటూ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన పరిశీలనలు సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి అత్యంత ప్రయోజనకరమన్నారు.

## వ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమం..

### మండల వ్యవసాయ శాఖ అధికారి వాసు.



**పొదలకూరు మేజర్ న్యూస్**..మండలంలోని లింగంపల్లి గ్రామ ఆర్బీకే లో శుక్రవారం వ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటకు ప్రత్యమ్నాయం పెసర, నువ్వు వంటి వర్షాధార పంటలు సాగు చేయాల్సిందిగా తెలిపారు. కాలువల ద్వారా, బోర్ల ద్వారా సాగులోకి రాని వాటిని కూడా వర్షాధార పంటలుగా ఎంచుకొని పెసర, నువ్వు సాగుచేసుకోవాలని సూచించారు. ఆర్బీకే లోని రైతులను బృందాలు గా చేసి వారికి పంటల గురించి, విత్తన అవసరాల గురించి, ఆయా పంటల సాగు చేయు విధానం గురించి తెలియజేసి, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను ఆధారంగా చేసుకుని ఇప్పటికే దుక్కి దున్ని వుండే వారు వర్షం ఆగిన వెంటనే పెసర, నువ్వు విత్తనాలు పొలంలో విత్తు కోవాలని, అలాగే ఇప్పటికీ దుక్కి చేయని పొలంను ఆరుదల కి రాగానే దుక్కి దున్ని తరువాత కురిసే వర్షాలకు నువ్వు పంటను సాగు చేసే విధంగా సిద్ధంగా వుంచుకోవాలన్నారు. రైతులు వారివారి పరిధిలోని ఆర్బీకే లలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లను కలిసి వారికి కావాల్సిన విత్తనాల కోసం ఆర్బీకే లలో నమోదు చేసుకోవాలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సహాయ గణాంకా అధికారి ఎండీ రహిముద్దీన్, విఏఏ లు, విహెచ్ఏ లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా, ఇద్దరికి గాయాలు

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని మాసాయిపేట గ్రామ సమీపంలో మలుపు వద్ద శుక్రవారం ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరికి గాయాలైన సంఘటన చోటుచేసుకొంది. వివరాల మేరకు మాసాయిపేటలో కంకర లోడు చేసుకొని గంగిరెడ్డిపల్లి గ్రామానికి బయలుదేరిన ట్రాక్టర్ మలుపు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి గుంతలోకి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ నాగేశ్వరరావుకు స్వల్ప గాయాలు కాగా, ట్రాక్టర్లో ఉన్న కేశవులు అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతోపాటు కాలు విరిగింది. అతన్ని మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు. ప్రమాదంపై పోలీసులకు ఏలాంటి పిర్యాదు అందలేదు.

## పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు

## వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వినోద్ రెడ్డి



**కోట, మేజర్ న్యూస్** పార్టీలకతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని వైయస్సార్ సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి, పలగాటి సంపత్ కుమార్ రెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం కొక్కుపాడు సచివాలయ పరిధిలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నా .. మరోసారి సీఎం జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. జగనన్న తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జగన్ చేసిన మంచి పనులను చూసి మరోసారి ఆశీర్వదించాలన్నారు. సచివాలయం ఎదుట సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. వాలంటీర్లకు కిట్లను పంపిణీ చేశారు. జగనన్న పరిపాలన పై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. అందుకు ప్రజలు ప్రతిస్పందిస్తూ జగనన్న ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని మరలా జగనన్నని ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ,ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి ,సర్పంచ్ ఇందిరమ్మ ,ఎంపీటీసీ హిమబిందు, జెసిఎస్ కన్వీనర్ షేక్ మొబిన్ భాష , నేదురు మల్లి హరిచంద్ర రెడ్డి, పలగాటి వంశీ కృష్ణారెడ్డి, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, పంచాయితీ కార్యదర్శి నేదురుమల్లి అనిత రెడ్డి ,సచివాలయ సిబ్బంది, గృహసారథులు ,వాలంటీర్లు, ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## నీటి యాజమాన్య పద్ధతులను తప్పక పాటించాలి



**విడవలూరు మేజర్ న్యూస్.** రబి వరి సాగులో రైతులు నీటి యాజమాన్య పద్ధతులను తప్పక పాటించాలని వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య అన్నారు మండల కేంద్రమైన విడవలూరు ఆర్బికేలు శుక్రవారం రైతులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వల్ప కాలిక వరి వంగడాలైన కె ఎన్.ఎం- 1638, ఎం టి యు- 1010, ఎన్ ఎల్ ఆర్- 34449, ఆర్ ఎన్ ఆర్ 15048 వాటిని మాత్రమే వినియోగించాలని కోరారు వీటివల్ల నీటి వినియోగం తక్కువ అవుతుందని తెలిపారు అలాగే నారుమడుగు నుంచి కోత తుది దశకు వచ్చేవరకు రైతులు తప్పనిసరిగా నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని కోరారు. దీనివల్ల ఖర్చు కూడా తక్కువ అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి దక్కిలి మండల తెలుగు యువత మాజీ

## అధ్యక్షులు చెలికం శ్రీహరి రెడ్డి కన్నుమూత

**దక్కిలి మండలం మేజర్ న్యూస్** .... దక్కిలి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చెలికం శ్రీహరి రెడ్డి (58) శుక్రవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. శ్రీహరి రెడ్డి గతంలో టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులుగా పార్టీకి సేవలు అందించారు. సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీలో చాలా నిబద్ధత, నిజాయితీగా పార్టీ కోసం పనిచేశారు. అతనుకు భార్య ఓ కుమార్తె ఉన్నారు. చెలికం శ్రీహరి రెడ్డి తన వ్యవసాయ పొలంలో పనిచేసుకుంటూ అక్కడ గుండెపోటుతో మృతి చెందినట్లుగా తెలిసింది. అతని మరణ వార్త టిడిపి మండల పార్టీ శ్రేణులను నాయకులను తీవ్రదిగ్భ్రాంతి గురి చేసింది. ఈ సందర్భంగా దక్కిలి మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, చెలికం భాస్కర్ రెడ్డి, దక్కిలి చంద్రారెడ్డి, మూర్తి, వెంకటయ్య పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయన పార్టీవదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, రేపు అనగా శనివారం ఉదయం దహనక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# సంక్షేమ వరాల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** సంక్షేమ వరాల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పునబాక సచివాలయం నందు సచివాలయం కన్వీనర్ అట్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అను కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. సియం జగన్ మోహన్ రెడ్డి పునబాక సచివాలయం పరిధిలో ఇప్పటి వరుకు లబ్దిదారులకు 22 కోట్ల 14 లక్షల రూపాయలు చేకూరిందని ప్రజలకు వివరించారు. అదేవిదంగా ఇంకా ఎవరైనా అర్హత కలిగి పథకాలు అందకపోతే స్థానిక సచివాలయంలో ఉన్న సిబ్బందికి తెలియచేయాలన్నారు. ఇలాంటి సంక్షేమం మరింత ప్రజలకు అందాలంటే రానున్న ఎన్నికల్లో మరొమారు జగన్ మొహాన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, మండల కన్వినర్ ఒబ్బు వెంకటరత్నం,ఎంపిడిఓ సురేష్ బాబు, ఎంపిటిసి సభ్యులు కన్నలి కుమార్ స్వామి,స్థానిక సర్పంచ్ తుపాకుల చిత్ర ,నాయకులు లింగం నాయుడు, మురళి,సురేష్ రెడ్డి సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ ప్రజలు పాల్గొన్నారు.

## కారురూ లో మా నమ్మకం నీవే జగనన్న.

## ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు సీ ఎం కావాలంటే.

**తడ మేజర్ న్యూస్:** కారురు సచివాలయం పరిధిలో శుక్రవారం "మా నమ్మకం నువ్వే జగనన్న" ,"ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం శాసనసభ్యులు కిలివేటీ సంజీవయ్య సూచనలతో తడ మండల ఎంపీపీ కోళవి రఘు,తడ మండల కన్వనర్ కేలవి ఆరుముగం ఆధ్వర్యంలో కారూరు సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ప్రతి గడపలో జగన్ అందజేస్తున్న సంక్షేమ పథకాలు , వాలంటీర్ వ్యవస్థ ,గ్రామ సచివాలయం వల్ల ప్రజలకు జరిగే మేలు గురించి వివరిస్తూ జగన్ ని



మరలా సీ ఎం గా ఎన్నుకుందామని పిలుపు నిస్తూ గ్రామం లో ప్రతి గడపకు అభివృద్ధి గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో కారూరు సర్పంచ్ సుందరం రెడ్డి మురుగన్ రెడ్డి , వైఎస్సార్సీపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## తడ మండల నూతన యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

**తడ మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ తడ మండల శాఖ నూతన కౌన్సిల్ సమావేశం సాయంత్రం ఐదు గంటలకు ఎంపీపీ పాఠశాల తడకండ్రిగ నందు నిర్వహించారు .ఈ కార్యక్రమం కు యుటిఎఫ్ తిరుపతి జిల్లా కౌన్సిలర్ కావూరి ప్రభాకర్ , తిరుపతి జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ సునీ ల జన విద్య వేదిక జిల్లా కమిటీ అధ్యక్షులు ఎస్ చంగయ్య హాజరయ్యారు ఈ సమావేశంలో యుటిఎఫ్ తడ మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా కేటి నవీన్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కే అరుణ్ కుమారి, ఎన్ శ్రీనివాసులు ,ప్రధాన కార్యదర్శి కె రాంబాబు, కోశాధికారి ఎస్కే సర్దార్, కార్యదర్శులుగా బి సతీష్ బాబు, వై వెంకటరమణయ్య, ఎన్ వెంకట రమణయ్య ,ఎస్ బాబు, ఏ భాగ్యమ్మ ,ఎం చలపతి పి ధనంజయరావు లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## రూ.80 లక్షల అభివృద్ధి పనులకు

## శంకుస్థాపన-నగర్ ఎమ్మెల్యే.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు లోని 4వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్ మెయిన్ రోడ్డు, న్యూ కాలనీ మెయిన్ రోడ్డులకు సంబంధించి రూ.80 లక్షలతో నిర్మిస్తున్న పనులకు నగర శాసనసభ్యులు పి.అనీల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక డివిజన్ లో మరికొన్ని ప్రాంతాలలో రోడ్లు, డ్రెయిన్స్ వేస్తున్నామని, వచ్చే పండుగకు పెండింగ్ లేకుండా అన్నీ పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి.ఖలీల్‌అహ్మద్, కార్పొరేటర్ పోలంరెడ్డి లక్ష్మీప్రత్యూష, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు నెల్లూరు ట్రాఫిక్ సిఐ వార్నింగ్.

**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని ఆర్టీసీ సర్కిల్ వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు జరిగింది. ఇష్టా రాజ్యాంగ ఆటోలను నడిపే డ్రైవర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ వేమారెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులు పరిమితికి మించి ఆటోలో ఉండకూడదని సూచించారు. డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చో బెట్టుకోవద్దని కోరారు. లైసెన్సు లేని వారిపై కేసు నమోదు చేశామన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హాజరైన ఎమ్మెల్సీ .

**నెల్లూరు మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా పుంగనూరులో నియోజకవర్గం చౌడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి 67 వ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పూర్వపు 13 జిల్లాల నుంచి ఒక్క జిల్లా నుంచి ఇద్దరు బాల, బాలికలు పోటీల్లో పాల్గొన్నారు. నాలుగు రోజులపాటు జరగనున్న ఈ పోటీలకు చిత్తూరు ఎంపీ రెడ్డప్ప తో కలిసి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. పిల్లలు చదువుతోపాటు ఏదో ఒక కొకరికులం యాక్టివిటీ రాణించాలని తెలిపారు. క్రీడల ద్వారా మాటసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం అలవరుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పిడిలు పాల్గొన్నారు.

## సియం జగన్ ను కలిసిన కామిరెడ్డి

## 36 కోట్ల నిధులతో చెంబేడు చెరువును రిసర్వాయిర్ గా మార్చేందుకు గ్రీన్ సిగ్నల్



**పెళ్ళకూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తాడేపల్లిలోని సియం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని రైతులకు ఎన్.డి.సి.సి.బి బ్యాంకు ద్వారా రైతులకి రుణాలు అందించడంలో ముందున్నామని సియం దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలోని రైతులకు మన ప్రభుత్వం వచ్చిన తరువాత రైతు భరోసా పథకం ద్వారా ఎంతో మంది ప్రజలకు లబ్ది చేకూరిందని సియం దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మండలంలోని చెంబేడు చెరువును 36 కోట్ల నిధులతో రిసర్వాయిర్ గా మార్చేందుకు సియం జగన్ మోహన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఎన్.డి.సి.సి.బి బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి. చెంబేడు చెరువును రిసర్వాయిర్ ను చేసేందుకు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వారు తెలిపారు.

## ఎన్నికల హామీలను 99 శాతం నెరవేర్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి.

### వైసిపి మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి

### వైసిపి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్






**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**2019ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే 99 శాతం అమలు చేసిన ఘనత సిఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని నాయుడుపేట మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఓట్టూరు కిషోర్ యాదవ్ అన్నారు.నాయుడుపేట మండలంలోని కల్లిపేడు సచివాలయంలో శుక్రవారం ఓట్టూరు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో వై.ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలు పథకాల్లో భాగంగా కుల మత రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేసి వారి జీవితాల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెలుగు నింపారన్నారు.రాష్ట్రంలో నూతనంగా గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుద్యోగులకు గ్రామ సచివాలయాల్లో ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ యువతను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంద న్నారు.నాడు నేడు ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలు,వైద్య శాలలు అభివృద్ధి చేసిన ఘనత జగనన్నకిదక్కుతుందన్నారు.సంక్షేమ పథకాలు అమలు చేసిన బోర్డుని ఆవిష్కరించి,జెండా ఎగరవేశారు. ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు అమలు చేసిన కరపత్రలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలంటే మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రతి సచివాల యంలో రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి పాలనను గడప వద్దకే తెచ్చార న్నారు.హెల్త్ సెంటర్ల ద్వారా నాణ్యమైన వైద్యం ఇంటి ముందు కేఅందేలా చేశారన్నారు.గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు.జగనన్న పాలనలో నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నా యన్నారు.అనంతరం రైతులకు ఎరువులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ అత్తికాయల కృష్ణవేణి,సచివా లయం కన్వీనర్లు అత్తికాయల సుధాకర్ సుంకర పవన్, అత్తి కాయల హరినాథ్,వైసీపీ నాయ కులుముమ్మడి నారాయణ,పల కాల కృష్ణయ్య,అత్తికాయలు శీనయ్య,ఈఓపిఆర్డి సచివాల య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.లి

# పేదల పాలిట పెన్నిధి "రాజనేని" ట్రస్ట్





### - నిరుపేదలకు చదువు

### - సాయం..చేయూత ట్రస్ట్ లక్ష్యం

**గూడూరు, మేజర్‌న్యూస్** ప్రార్థించే పెదవుల కన్న.. సాయం చేసే చేతులు మిన్న అనటమే కాదు... ఆచరించి సమాజానికే ఆదర్శంగా నిలుస్తున్నారు రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ (ఆర్ఆర్‌సిటి) చైర్మన్ రాజనేని శ్రీనివాసులు నాయుడు. ట్రస్ట్ ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చిల్లకూరు మండలంలోని చేడీమాల గ్రామానికి చెందిన రాజనేనీ పిచ్చయ్య నాయుడు- నీలావతమ్మ దంపతులకు మొదటి సంతానం శ్రీనివాసులు నాయుడు. చిన్న తనంలో పోలియో సోకి అంగవైకల్యంతో ఇబ్బంది పడినా అధైర్య పడకుండా పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్నతనం నుండి తల్లితండ్రుల ప్రోత్సాహంతో చదువులలో మేటిగా తయారయ్యారు. ఉన్నత చదువు చదివిన శ్రీనివాసులు చార్టెడ్ అకౌంటెంట్‌గా స్థిరపడ్డారు. ఎంత సంపాదించినా ఎంత ఉన్నా తను వచ్చిన దారి మరిచి పోకుండా తనలాంటి వారికి అండగా నిలుస్తున్న మహెూన్నతుడు "రాజసం" ఉట్టిపేడలా వ్యవహరిస్తున్న రాజనేని శ్రీనివాసులునాయుడు గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎంత దూరంలో ఉన్నా తన ఊరు...తమ ప్రాంతంలో ఏదో చేయాలన్న తపన ముందుకు నడిపింది. అదే లక్ష్యంతో ఏదో చేయాలనీ, సమాజానికి తన వంతు సాయం అందివ్వాలన్న తపనతో శ్రీనివాసులు నాయుడు తాత పేరు మీద 2016లో రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ (ఆర్ఆర్‌సిటి) స్థాపించారు. స్వచ్ఛంధ సంస్థ స్థాపించాము అయిపోయింది అనుకోకుండా ఏడు సంవత్సరాలుగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వేలాదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి చారిటబుల్ ట్రస్ట్ పేరు నిలిచిపోయాలా అందిరి మనన్నలు పొందుతూ పలు అవార్డులు అందుకున్నారు. నిరుపేద కుటుంబాలకు, వృద్దులకు, వికలాంగులకు, విద్యార్థులకు, వితంతవులకు, క్యాన్సర్ బాధితులకు, ప్రమాదాలల్లో క్షతగాత్రులులైన వారికీ, ఇలా ఏ విధమైన ఆపద వచ్చినా నేనున్నాను అంటూ నిరుపేదలు ఎంతోమందికి ఆర్థిక సహాయం అందించిస్తూ.. ప్రాణ ప్రాయంలో ఉన్న వారికి ప్రాణం పోసిన గొప్ప మనసున్న మనిషి రాజనేని శ్రీనివాసులు నాయుడు. చేడిమాల గ్రామానికి కాకుండా మండలం, నియోజకవర్గం, జిల్లా, అంతరాష్ట్రాల పరిధిలో ప్రకృతి విపత్తుల సమయంలో నేనున్నానంటూ ఆదుకున్నారు. సేవా కార్యక్రమాలు విస్తృత పరచి ఆపదలో ఉన్న వారికి మేము ఉన్నాం అంటూ వారికి తోడుగా, ఆర్థిక చేయూత, నిత్య అవసర సరుకులు అందివ్వడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం గోరు ముద్ద పేరుతో అల్పాహారం అందిస్తున్నారు. నిరుపేదల్లో "విద్య" మార్పుకు దోహదం చేస్తుందని నమ్మిన వ్యక్తి పలు కుగ్రామాల్లో నిరుపేదలకు విద్యను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు ప్రభుత్వం ఆహారం అందిస్తే వారి సహాయకులు పడుతున్న ఇబ్బందులు గుర్తించి ప్రతి రోజు సాయంత్రం సహాయకులకు ఆహారం అందిస్తున్నారు. సేవా కార్యక్రమాలు చేస్తూ ఒకవైపు మాధవ సేవ, మరొక వైపు మానవ సేవా కార్యక్రమాలు నిర్వహించడం శ్రీనివాసులు నాయుడుకే సాధ్యం అయ్యింది. వృత్తి రీత్యా శ్రీనివాసులునాయుడు హైదరాబాద్ లో ఉన్నా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏ ఒక్క రోజు సేవా కార్యక్రమాలు ఆటంకం లేకుండా కొనసాగిస్తున్నారు. పత్రికల్లో, టివి లల్లో సామాజిక మాధ్యమాల్లో వచ్చే సమస్యలు పై స్పందించి ఆయా ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక సహాయం అందిస్తుండడం విశేషం, గతం లో తమిళనాడు, కేరళ, వైజాగ్ ప్రాంతాల్లో సంబవించిన ప్రకృతి విపత్తులు, వరదల్లో నష్ట పోయిన ప్రజల కోసం బియ్యం, నిత్యావసర సరుకులను లారీల ద్వారా తీసుకెళ్లి ఆయా ప్రాంతాలకు వెళ్లి బాధితులకు అందించిన ఘనత సంస్థకు దక్కుతుంది. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థుల్లో ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అందించి ప్రజలను చైతన్య పరచడమే కకాఉండా సహాయ సహకారాలు అందించి అండగా నిలిచారు. తమ పరిధిలోని నిరుపేద వితంతువు, వృద్దులకు, వికలాంగులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యే వరకు ట్రస్ట్ ద్వారా పింఛన్ లు అందిస్తున్నారు. వికలాంగులకు ట్రై సైకిల్ లు, బైక్ లు అందించడం, పాఠశాల్లాకు ఆసుపత్రులకు మౌలికసదుపాయాలు ఏర్పాటు చేయడం పేద విద్యార్థులకు చదువులకు ఆర్థికసాయం అందిచడం, విద్యార్థులుకు విద్య సామాగ్రినీ అందిచడం, చలివెంద్రాలు, గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు, రక్తదాన శిబిరాలు ఇలా ఎన్నో మహత్తర కార్యక్రమాలు చేపట్టిన ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు ట్రస్ట్ కమిటీ ఏర్పాటు చేసి ఎటువంటి లాభపేక్ష లేకుండా సొంత నిధులతో నిస్వార్థ సేవలు అందిచడం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్‌కు మాత్రమే సాధ్యం అయ్యింది.

# సంక్షేమం,అభివృద్ధే జగనన్న ధ్యేయం

### సంక్షేమం,అభివృద్ధే జగనన్న ధ్యేయం

### సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి

**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సూర్య మేజర్ న్యూస్.**సూళ్లూరుపేట మండలం పరిధిలోని కోటపోలూరు2 సచివాలయం నాదెండ్లవారి కండ్రిగ పంచాయతీ లో సర్పంచ్ మరియు మండల కో ఆప్షన్ సభ్యులు వెల్లూరు సుకుమార్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలను అక్కున చేర్చుకుని వారి అభ్యున్నతికి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు.బడుగు, బలహీన వర్గాలను ఓటుబ్యాంకు రాజకీయాలకు పరిమితం చేసిన చంద్రబాబు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడుగు,బలహీన వర్గాలను విస్మరించారని విమర్శించారు.సామాజిక సాధికారతే ధ్యేయంగా అన్ని వర్గాలకు న్యాయం చేసి, రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా బడుగులకు అవకాశం కల్పించి,రెండేళ్ల కోవిడ్ సంక్షోభాన్ని అధిగమించి, ఆర్థికంగా,ఆరోగ్యంగా భద్రతను,నమ్మకాన్ని కల్పించి మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.నాడు%--%నేడుతో విద్యారంగంలో,సురక్ష ద్వారా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి 96 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తూ,అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పార్టీలకతీతంగా జగనన్న అమ్మ ఒడి,వసతి దీవెన,విద్యాదీవెన,వైఎస్సార్ రైతు భరోసా,సున్నావడ్డీ,ఉచిత పంటల బీమా,ఫించన్ కానుక, చేయూత,ఆసరా,నేతన్న నేస్తం, జగనన్న చేదోడు,కళ్యాణమస్తు, షాదీతోఫా,జగనన్న తోడు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని వివరించారు. అంతకుముందు వైయస్సార్ పార్టీ జెండాను ఆవిష్కరించి,గడప గడపకు వెళ్లి,ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు.2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోహన్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి,వీరాస్వామి,రమేష్ రెడ్డి, ముచ్చుకాల హర్ష, శ్రీను, చిన్న రాజ, రంజిత్,మరియు ఎంపీడీఓ,సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటరీలు,సంబధిత అధికారులు పాల్గొన్నారు.





## కాపులకు రిజర్వేషన్ అందనిద్రాక్షేనా

**-కోర్టు వాయిదాతో ఆశలపై నీరేనా**

**-రాష్ట్రంలో 21.15శాతం కాపు జనం**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 21.15శాతం మంది జనాభాగా ఉన్నామని చెబుతున్న కాపులు నాలుగుదశాబ్దాలుగా తమను బిసిల జాబితాలో చేర్చాలన్న ఉద్యమాలు ఉవ్వెత్తున నిర్వహించగా అందరూ హామీలిచ్చారే తప్ప అమలుకు నోచుకొనకపోగా ఈ అంశం మరుగునపడిందని, ఇటీవల కాపులకు 5శాతం రిజర్వేషన్ అంశం కోర్టులో కొందరు వేసిన పిటిషన్ విచారణ జనవరికి వాయిదా పడింది. మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ రానుండి. ఏప్రెల్‌లో ఎన్నికలు జరుగనున్నాయంటున్నారు. ఇక రిజర్వేషన్ అందని ద్రాక్షేనా అని పలువురు కాపులు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల్లో కీలకంగా మారుతున్న కాపులు ఎన్నికల అనంతరం కరివేపాకులాగా అవుతున్నారని వారభిప్రాయపడుతున్నారు. అనాదిగా ఎన్నో ఉద్యమాలు జరిగినా కాపుసంఘ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం దాదాపు20లక్షల మందితో మహొద్యమం, దీక్ష నిర్వహించగా నాటి ప్రభుత్వం ఉద్యమాన్ని అణగదొక్కిందని, దీక్షను భగ్నం చేశారని, హింసాత్మకంగా వ్యవహరించారని, అక్రమకేసులు బనాయించారని వారు ఆవేదనతో చెబుతున్నారు. రాష్ట్రంలోని పాతజిల్లాలవారీగా చూస్తే నెల్లూరుజిల్లాలో 15శాతం, అనంతపురంలో 20, చిత్తూరులో 22, కడపలో 25, తూర్పుగోదావరిలో 25, గుంటూరులో 20, కృష్ణాలో 20, కర్నూలులో 15, ప్రకాశంలో 20, శ్రీకాకుళంలో 20, పశ్చిమగోదావరిలో 23, విశాఖపట్టణంలో 22, విజయనగరం జిల్లాలో 28శాతంగా కాపులున్నారని చెబుతుంటారు. అయితే గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రప్రభుత్వం నుండి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన ఇబిసిలకు 10శాతం రిజర్వేషన్‌లో 5శాతం కాపులకు కేటాయించేలా నిర్ణయించి ఈమేరకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రానికి పంపారని, అనంతరం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆ అంశాన్ని కనుమరుగుచేశారని వారు చెబుతున్నారు. కానీ 50శాతం రిజర్వేషన్ అనేది రాష్ట్ర ముఖ్యమంత్రుల చేతుల్లో లేదని, అయితే కేంద్రప్రభుత్వం కూడా అనాదిగా ముక్తకంఠంతో కోరుతున్న కాపుల బిసి రిజర్వేషన్ విషయం పట్టించుకోవడం లేదని, ఏ ప్రజాప్రతినిథి కూడా అందుకు యత్నించడం లేదని, కాపు,తెలగ,బలిజ,ఒంటరి పేర్లతో రాష్ట్రంలో అధికంగా ఉన్న తమను ఎన్నికల సమయంలో ఓట్‌బ్యాంకుగా వాడుకునేందుకు యత్నిస్తుంటారని, బుజ్జగిస్తుంటారని, అంతర్గతకలహాలు సృష్టిస్తుంటారని, పబ్బంగడుపుకొని వదిలేస్తుంటారని కాపు సంఘ నాయకులు వెలిశెట్టి శ్రీహరిరాయల్ తదితరులు చెబుతుంటారు. కాపులు రాజకీయంగా ఎదిగితే తమ మనుగడకు ముప్పుగా భావించి అన్ని రాజకీయపార్టీల వారు బిసిల జాబితాలో చేర్చకపోగా ఉద్యమాలను అణగదొక్కుతుంటారని, కాపుల పట్ల అభిమానం చూపినట్లే నటించి కాలంగడుపుకుంటుంటారని వారు ఆవేదనతో వ్యాఖ్యానిస్తున్నారు. కాపులకు రిజర్వేషన్ లేనందున విద్య,ఉద్యోగాల్లో అవకాశాలు కోల్పోతున్నామని వారు వాపోతున్నారు. గతంలో ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య కాపులకు బిసి రిజర్వేషన్ కల్పించగా మద్రాసురాష్ట్రం నుండి విడిపోయినప్పటినుండి కాపులపై కుట్రపన్నారని, రిజర్వేషన్ సౌకర్యం రద్దుచేశారని, ఎలాంటి కమీషన్‌లు కూడా లేకుండా రద్దు చేశారని, ఉద్యమించిన కాపులకు కాసుబహ్మానందరెడ్డి, వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌టిరామారావు, నారా చంద్రబాబునాయుడు తదితరులు హామీలిచ్చినా అమలు చేయలేదని, జగన్మో హన్‌రెడ్డి అసలు పట్టించుకొనకుండా నిర్లక్ష్యంగా మాట్లాడారని వారంతా ఆవేదనతో చెబుతున్నారు. రాష్ట్రంలో 1910నుండి 1956వరకు, 1961నుండి 1966వరకు తెలగ,బలిజ,కాపులు బిసిల జాబితాలో ఉండేవారని, అనంతరం ఎలాంటి కమీషన్‌ల నివేదికలు లేకుండానే రద్దు చేశారని, అన్నిరంగాల్లో వెనుకబడిన కాపు,బలిజ,తెలగ,ఒంటరి సంఘీయులు బిసిల జాబితానుండి తొలగించినందున విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని, ఎన్ని ఉద్యమాలు నిర్వహించినా ఫలితం లేకపోయిందని, ఎవరూ కనికరించలేదని కాపులు తీవ్ర మనోవేదనతో ఉన్నారు. తమ రిజర్వేషన్లపై 1995లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అమలు చేయనందున తాము తీవ్రంగా నష్టపోతున్నామనికర్నాటక,తమిళనాడుల్లాగా రిజర్వేషన్ 69శాతంకు పెంచాలని కోరినా, 2004,2009లో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని వారు మనోవేదన చెందుతున్నారు. కాపుల్లో కొన్ని కులాలు కొన్ని జిల్లాల్లో బిసిలుగా, మరికొన్ని జిల్లాల్లో ఓసిలుగా ఉన్నారని, అందరికీ రిజర్వేషన్ సౌకర్య సాధనకు మళ్ళీ అదునుచూసి ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు తమ రాష్ట్ర నాయకులు యోచిస్తున్నారని వారు చెబుతున్నారు. మరి ప్రభుత్వం వారి విషయం పరిశీలిస్తుందేమో చూడాల్సి ఉంది.

## మళ్ళీ జగనన్నే ఎందుకు కావాలి... ప్రజలారా ఆలోచించాలి....








**-డాక్టర్ "చిల్లూరు"**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డే ఎందుకు కావాలనే విషయమై ప్రజలంతా ఆలోచించాలని ఆత్మకూరు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, చిన్నపిల్లల వైద్యనిపుణులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఏసిఎస్‌ఆర్‌కాలనీలోని సచివాలయం (17, 19, 20 వార్డుల పరిధి)లో మళ్ళీ జగనన్నే ఎందుకుకావాలి అనే కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఆదిశేషయ్య ప్రసంగించారు. తొలుత ఈ సచివాలయ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం నుండి అందిన సంక్షేమఫలాల వివరాలను తెలిపే బోర్డులను ఆవిష్కరించారు. ప్రజలకు ఈవివరాలకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. సమావేశానంతరం 19వవార్డు పరిధిలోని బంకా వెంకటేశ్వర్లు ఇంటికెళ్ళి నేతలు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను వివరించి రానున్న ఎన్నికల్లో వైసిపికి మద్ధతివ్వాలని ఆయనను కోరారు. సచివాలయం సమీపంలో వైసిపి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య ప్రసంగిస్తూ ముఖ్యమంత్రిగా నాలుగున్నరేళ్ళ క్రితం బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి నిరంతరం రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనం కల్పించాలి, పాలనను చేరువచేయాలని పట్టుదగా కృషిచేశారని, అందుకుగాను సచివాలయ, వాలెంటరీ వ్యవస్థలను ప్రారంభించారని, విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు, సంస్కరణ తెచ్చారని, అన్నివర్గాల ప్రజలకు ఆర్థికచేయూతనివ్వాలని, ఆర్థికవెసులుబాటు కల్పించాలని దాదాపు 25 సంక్షేమపథకాలను వినూత్న తరహాలో రూపొందించి అమలు చేశారని, ఇంతటి జనరంజకపాలన అందించి ప్రజలకు ప్రయోజనాలు కల్గించిన జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆమేరకు ప్రజలు ఆలోచించాలని, రానున్న ఎన్నికల్లో వైసిపిని ఆదరించాలని, జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలని డాక్టర్ ఆదిశేషయ్య కోరారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలన్నింటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని, పారదర్శకంగా ప్రయోజనం కలగాలని సిఎంతో సమాంతరంగా ఆత్మకూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి తీవ్రంగా పట్టుదలగా కృసిచేస్తున్నారని, నిరంతరం ప్రజల్లోనే ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి ప్రత్యేక తరహాలో కృషి చేస్తున్నారని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మేకపాటి విక్రమ్‌రెడ్డిని అఖంఢ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కెఓరారు. ఈకార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్ధార్, కౌన్సిలర్లు కొండా స్వరూపారాణి, గంధళ్ళ వేణు, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, దగ్గుమాటి శివకోటారెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా,కొండా వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, ముజీబుల్లా, కొప్పోలు చిన్నపురెడ్డి, కొండా చిన్న వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, ఆయా వార్డుల పరిధిలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో కొనసాగుతున్న వర్షం

**- మెట్టప్రాంతానికి ప్రయోజనకరం**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో వర్షం కురవడం శుక్రవారం కూడా కొనసాగింది. ఆత్మకూరు పట్టణం, మండలంలో మంగళ, బుధ వారాల్లో వర్షం స్వల్పంగా కురువగా గురువారం ఆకాశం బాగా మేఘావృతమై ముసురుపట్టి వర్షం ఓమోస్తరుగా కురుస్తుండడంతో చలిగాలులు విపరీతంగా వీయడం తెల్సిందే. శుక్రవారం పగలంతా ఆకాశం మేఘావృతంగా ఉండగా సాయంత్రం ఓమోస్తరు వర్షం కురిసింది..మంగళవారం మండలంలో 17.4 మి.మీగా వర్షపాతం నమోదుకాగా బుధవారం 3.2మి.మీలు, గురువారం 8 మి.మీ, శుక్రవారం 22.8మి.మీల వర్షపాతం నమోదైంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఈనెల26వతేదీనాటికి అల్పపీడనంగా మారనుందని, 28నాటికి ఉత్తర ఈశాన్యదిశగా పయనించి బంగ్లాదేశ్ వైపు పయనిస్తుందని, ఈప్రభావంతో రాష్ట్రంలో 3రోజులపాటు ఓమోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణకేంద్రం పేర్కొంది. ప్రభావంతో ఆత్మకూరుతోసహా డివిజన్‌లోని అన్ని మండలాల్లో కూడా ఓమోస్తరు వర్షం కురుస్తోంది. మరో రెండురోజులుకూడా భారీ వర్షాలు



కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు పేర్కొంటున్న విషయం విధితమే. ఆత్మకూరు పట్టణంలో ఈవర్షానికి చలి విపరీతంగా ఉండగా దోమలు అధికమయ్యాయి. ఈ వర్షం మెట్ట ప్రాంత రైతులకు సంతోషం కలిగించిందని భావిస్తుండగా ప్రధానంగా ఈప్రాంతంలో వర్జీనియా పొగాకు రైతులు మరింతగా హర్షం వ్యక్తం చేస్తూ పొగాకునాట్లకు మంచిఅనువైనఅదునుగా భావిస్తూ సంతోషపడుతూ పొగాకు నాట్లను ముమ్మరం చేశారు. వర్షాభావంతో దిగాలు చెంది ఆకాశంవైపు ఎదురు చూస్తున్న పొగాకు రైతులకు ఈవర్షం ఊరటనివ్వగా వరిసాగు రైతుల్లో కూడా కొంతమేరకు ఆశలు చిగురిస్తున్నట్లుగా కన్పిస్తోంది.

## జనం కోసం జనసేనకు విశేష ఆదరణ

**- ఎక్కడ చూసినా ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కడుతున్న ప్రజలు**

**- మనుక్రాంత్ రెడ్డి , సుజయ్ బాబు.**

**నెల్లూరు మేజర్ న్యూస్** జనసేన చేపడుతున్న జనం కోసం జనసేన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి , నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 8, 10వ డివిజన్ల పరిధిలోని బాలాజీ నగర్ మసీదు సెంటర్ నుంచి సీఆర్ పీ డొంక మీదగా జనం కోసం జనసేన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ చూసినా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు ఎండ గడుతున్నారని అన్నారు. చిన్న పాటి వర్షానికే కట్ట పైన ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీసం అధికారులు , పాలకులు వారిని పలకరించిన పరిస్తితి లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జనసేన , టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు , జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా , నగర ప్రధాన కార్యదర్శి కంతర్ , డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస ముదిరాజ్ , నగర నాయకులు వినయ్ , జీవన్ , శేఖర్ , షారుఖ్ , షఫీ , సాయి , ప్రవీణ్ , మంజులమ్మ , ప్రశాంత్ , బాలు , బషీర్ , కదర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి సోదరుల సమక్షంలో టిడిపిలో చేరిన కీలక నేత చెవిరెడ్డి అశోక్ రెడ్డి....

### వరుస చేరికలతో మరింత బలోపేతమవుతున్న టిడిపి...



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. 24వ డివిజన్ పరిధిలోని కనుపర్తిపాడు గ్రామానికి చెందిన చెవిరెడ్డి అశోక్ రెడ్డి ఆయన అనుచరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో చెవిరెడ్డి అశోక్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా వేసి కోటంరెడ్డి సోదరులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ పై నమ్మకంతో పార్టీలో చేరిన చెవిరెడ్డి అశోక్ రెడ్డికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. తెలుగుదేశం పార్టీలో గత 15 రోజులుగా వరుసగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నూతనంగా పలువురు నేతలు, కార్యకర్తలు చేరుతున్నారని కష్టకాలంలో తనకు అండగా ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటానని ఈ సందర్భంగా కోటంరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున వైసీపీ నేతలు సంసిద్ధంగా ఉన్నారని రాబోయే రోజుల్లో ముఖ్యమైన నేతలందరూ పార్టీలో చేరుతామని చెబుతున్నారని రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి జనసేన కూటమిని రాష్ట్రస్థాయిలో గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి గా చేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఆరవ శ్రీనివాసులు, వేల్పుల అజయ్, ఉదయ్ కుమార్, ఆవుల వెంకటేశ్వర్లు, పులి హరికృష్ణ ఉయ్యాల జగన్, సాయి ప్రసాద్, దుగ్గిశెట్టి కోటేశ్వరరావు, చందులూరు సుధాకర్, చోలామయ్య, దేవరాల శశిధర్, మనోహర్ రెడ్డి శ్రీనివాసులురెడ్డి, ప్రసాద్, రమేష్, రవి, టి. రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కులాంతర వివాహాలకు ఇచ్చే నగదును కళ్యాణమస్తుకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లించడం అన్యాయం

### -దళిత సంఘర్షణ సమితి ఎస్.మల్లి



**కావలి మేజర్ న్యూస్:** కావలి కేంద్ర ప్రభుత్వం కులాంతర వివాహాలకు ఇచ్చే నగదును కళ్యాణమస్తుకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లించడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం ధర్నా చేసి ఆర్డిఓకి వినతిపత్రాన్ని అందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ , జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళిత గిరిజనులకు సంబందించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను జగనన్న స్వంత పథకాలకు దారి మళ్లించుకుంటున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే కులాంతర వివాహం చేసుకున్న జంటలకు లక్ష రూపాయలు చొప్పున 2021 నుంచి 2023 వరకు కేంద్ర ప్రభుత్వం 150 కోట్ల రూపాయలు సామాజిక సాధికార పథకం కింద అంబేడ్కర్ ఆశయాలను జోడిరచి కులాంతర వివాహాలు చేసుకున్నవారిని ప్రోత్సహించాలని, ఏటా వంద కోట్ల రూపాయలు కేంద్రం నుంచి వస్తున్నాయని అన్నారు. అవి 2018 నుంచి 2023 వరకు ఒక్క పైసా కూడా కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ఒక్క పది పైసలు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పుడు కళ్యాణమస్తు పథకంలో అనేక చిక్కులు పెట్టి 10వ తరగతి పాసై ఉండాలని, 4 చక్రాల బండి ఉండకూడదని, 3 ఎకరాలకు మించి భూమి ఉండకూడదని, 200 యూనిట్లు కరెంటు వినియోగించకుండా ఉండాలని పేర్కొంటూ ఈ పథకానికి కోత పెట్టినారని తెలియచేసారు. కులాంతర వివాహం చేసుకున్న జంటలను కూడా అవమానంగా మాట్లాడి అంబేడ్కర్ ఆశయాలను దెబ్బతీసినారని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల 8 నెలల తరువాత దళిత, గిరిజన వెనుకబడిన వర్గాలకు కళ్యాణమస్తు పేరిట డబ్బులు వేస్తామని చెప్పటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహక బహుమతులను అంబేడ్కర్ జయంతి ఏప్రిల్ 14న ప్రతి ఒక్క జంటకు ప్రోత్సాహకాలకు ఇచ్చి ప్రోత్సహించేవారని, కనీసం అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు జరపడం కూడా మానివేశారని చెప్పారు. 27 సంక్షేమ పథకాలు. రద్దులోనూ కులాంతర వివాహం చేసుకున్నవారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని కూడా రద్దు చేసినారని తెలియచేసారు. ఈ విధంగా ఒక పద్ధతి ప్రకారం దళిత సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా కోట్ల రూపాయల కేంద్ర నిధులను ఇళ్ళ కొరకు, భూమి కొనుగోలు కొరకు కోట్ల రూపాయలు మళ్ళించి ఒక్క ఇల్లుకూడా సక్రమంగా కట్టకుండా నాసిరకం ఇళ్ళతోటి సర్వనాశనం చేశారని తెలిపారు. ఈ విధంగా చేయడం. అన్యాయం, దళిత గిరిజనులకు సంబంధించిన నిధులు వారికే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలియచేసారు. ఈకార్యక్రమంలో బ్రహ్మయ్య, ముక్కు మోహన్‌రావు, వెంకట రత్నం, మందా కృష్ణయ్య, జరుగుమల్లి విజయరత్నం పాల్గొన్నారు.

# డిబిఎస్ లో ఘనంగా జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలు




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శుక్రవారం డి బిఎస్ కళాశాల లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని డీ.బీ.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు తెలిపారు. శుక్రవారం నాడు డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల లో జరిగిన ఫ్రెషర్ డే వేడుకల కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు అన్ని విషయాల్లో ఆదర్శంగా నిలిచి వారితో సోదరా భావంతో స్నేహపూర్వకంగా మెలుగుతూ విద్యా విషయాలలో వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి రావు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఇచ్చేస్వాగత పార్టీ ఈ ఫ్రెషర్స్ డే అని జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులను అనుసరించి మంచి మార్గంలో పైనుంచి మంచి భవిష్యత్ ఏర్పరచుకోవాలని ఉద్బోధించారు. పై కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి రమేష్ బాబు , అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ప్రధమ ద్వితీయ సంవత్సర విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లితండ్రుల ఆశీర్వాదమే శ్రీరామరక్ష..

### రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి...



**సంగం. మేజర్ న్యూస్.** నేటి నుండి ప్రారంభమయ్యే33 రోజుల లక్ష మందిని కలిసే కార్యక్రమం భాగంగా రూరల్. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్వగ్రామం లోని తన తల్లిదండ్రుల చిత్రపటాలకు నమస్కరించుకొని శుక్రవారం ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగాతన స్వంత గ్రామం సంగం మండలం పడమటిపాలెం లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. నీటి నుండి ప్రారంభమయ్యే 33 రోజుల లక్ష మందినీ కలిశే కార్యక్రమం పై స్వగ్రామం లోనీ తన తల్లిదండ్రుల చిత్రపటాలకు నమస్కరించుకుని ఆశీర్వాదం తీసుకుని..ఆలయాల్లో పూజలునిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే చిన్నాన్న గ్రామ సర్పంచ్ కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి తో కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుండి 33 రోజుల పాటు లక్ష మందినీ కలిశే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నేను ఒక పక్క నా భార్య,ఇద్దరు కుమార్తెలు మరో పక్క రూరల్ నియోజకవర్గం లో వేరు వేరు గ్రామాలలో ఇంటింటికీ తిరగి ప్రచారం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రూరల్ నియోజక వర్గం లో ప్రతీ ఒక్కరి సలహాను స్వీకరిస్తానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన అభ్యర్థులను గెలిపించుకుని నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రినీ చేయడమే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వేధింపులకు గురి చేయడం దేశం లో ఎక్కడా చూడలేదు వైసీపీ ప్రభుత్వం లో చూస్తున్నామని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయాలని చూసిందని..హై కోర్టు పూర్తి బెయిల్ మంజూరు చేసిందని తెలిపారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే ముందు గత టిడిపి ప్రభుత్వం లో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పనులు చూసి టీడీపీ కి ఓటువేయాలని కోరారు.

## లింగంపల్లి తోపులో అనుమాస్పదంగా వ్యక్తి మృతి



**పొదలకూరు మేజర్ న్యూస్..** నెల్లూరు జిల్లా పొదలకూరు పంచాయతీ పరిధిలోని లింగంపల్లి తోపు వద్ద గ్రామానికి చెందిన దాచూరు. వెంకటేశ్వర్లు (28) సంవత్సరాల వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతికి గల కారణాలు తెలియాల్సిఉన్నది. సమాచారం అందుకున్న పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కులగణన సర్వే బాధ్యతగా నిర్వహించాలి.

**ఉదయగిరి మేజర్ న్యూస్ :** ఈనెల 27 నుంచి జరిగే కులగణణ సర్వేను బృందం బాధ్యతగా నిర్వహించాలని వెంగళరావునగర్ సచివాలయ ప్రత్యేకాధికారి టీ.శ్రీనివాసులు సూచించారు. శు క్రవారం సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సర్వేలో ప్రజలు సూచించిన విషయాలను చక్కగా నమోదు చేయాలన్నారు. ప్రతీ ఇంటిని సందర్శించి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొండ్రు తిరుపతి, పంచాయతీ రెవెన్యూ కార్యదర్శులు గాజులపల్లి అమర్నాథ్రెడ్డి, బిల్లుపాటి వెంకటేశ్వరు.! సిబ్బంది పాల్గొన్నారు.

# వాలంటరీ వ్యవస్థలతో కొత్త ఒరవడికి శ్రీకారం





### మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి

### ప్రజల ఉన్నతిని ఆకాంక్షించే వ్యక్తి మన ముఖ్య మంత్రి

### వైయస్ జగన్మోహన్ రెడ్డి.

### నాయకులు ఆరని దిలీప్ కుమార్ రెడ్డి, గెడి వేణు రెడ్డి.

**తిరుపతి జిల్లా ఓజిలి సూర్య మేజర్ న్యూస్** వాలంటరీ వ్యవస్థతో కొత్త ఓ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మండల అధ్యక్షులు పాదతి అరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వైసిపి నాయకులు అరని దిలీప్ కుమార్ రెడ్డి , సర్పంచ్ శ్రీ లక్ష్మి, ఆధ్వర్యంలో ఓజిలి మండలం లోని కురుగొండ సచివాలయంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు అరని దిలీప్ కుమార్ రెడ్డి, గెడి వేణు రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ రెండవ సారి ముఖ్యమంత్రి గా జగనన్నను గెలిపించుకోవాలని ఆయన కోరారు. జగనన్న ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పాలనతో నేడు మేము గడప గడపకు సగర్వంగా ప్రతి ఇంటికి వెళ్ళగలుగుతున్నామని మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు అరని దిలీప్ కుమార్ రెడ్డి , వేణు రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థలతో,ప్రజల ఇళ్ళ ముంగిటికే పాలన తీసుకువచ్చారని తెలిపారు. ఆనంతరం వారు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం దేశం లోనే అగ్రగామి గా నిలిచిందని తెలిపారు. లబ్ధిదారుల ను అర్హత నే ప్రామాణికంగా తీసుకుని పార్టీలు,రాజకీయాలు, కుల,మతాలకు అతీతంగా నవరత్నాలు,సంక్షేమ పథకాలను అందించి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపారని కొనియాడారు. చేయుత, ఆసరా, రైతు భరోసా సున్న వడ్డీ లు,జగనన్న తోడు,పొదుపు మహిళలకు రుణ మాఫీ వంటి పథకాల అమలు ద్వారా పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆయనకు అండగా నిలిచి ఆశీర్వదించి మరింత మంచి చేసేందుకు అవకాశం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి,ఈఓపీఆర్డి మోహన్, సర్పంచ్ శ్రీ లక్ష్మి, మాజీ సర్పంచ్ ఆరణి దిలీప్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గెడి వేణురెడ్డి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.



**విడవలూరు మేజర్ న్యూస్.** మండలంలోని పార్లపల్లి గ్రామానికి చెందిన ఇరువురు బాధిత కుటుంబాల కు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత జూన్ నెలలో మండలంలోని రామతీర్థం లో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా పార్లపల్లి గ్రామానికి చెందిన బండ్ల కార్తీక్ సర్వేపల్లి కళ్యాణ్ లు సముద్ర స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు సముద్రపు అలలలో చిక్కుకొని మృతి చెందారని తెలిపారు ఈ విషయం తెలుసుకున్న తాను ఆ బాధ్యత కుటుంబాలకు సహాయం చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని కోరగా దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేయటం జరిగిందన్నారు ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో మృతిచెందిన యువకుల తల్లిదండ్రులకు అందజేశామన్నారు.

**ట్రస్టు ద్వారా లక్ష రూపాయలు సహాయం.**

సముద్రంలో పడి మృతి చెందిన కార్తీక్ మరియు కళ్యాణ్ కుటుంబాలకు నల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి ట్రస్ట్ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి 50 వేల రూపాయలు చొప్పున లక్ష రూపాయలను అందించినట్లు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి తెలియజేశారు ఈ మొత్తాన్ని త్వరలోనే అందచేస్తామన్నారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు మండల వైసీపీ కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి నాయకులు అచ్యుత్ రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి తిక్కవరపు జనార్దన్ రెడ్డి పాశం శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వచ్చేది వైసిపి ప్రభుత్వమే...

### గ్రామ సచివాలయాల మండల

### కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్.



**ముత్తుకూరు నవంబర్ 24 (మేజర్ న్యూస్)** రాష్ట్రంలో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని దొరువుల పాలెం గ్రామ సచివాలయం నందు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరిగింది. స్థానిక సర్పంచ్ సునందమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీటీసీ సభ్యులు ధారా శోభ, గ్రామ సచివాలయాల కన్వీనర్లు, సచివాలయం డిడిఓ ప్రసాద్, ఎంపీడీవో లక్ష్మణ్ రావు, గ్రామస్తులు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నెల్లూరు మాట్లాడారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు పనిచేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచిని సంక్షేమ పథకాలను గ్రామ అభివృద్ధిని వివరించాలన్నారు. తదుపరి కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పక్కాగా ఓటర్లు సవరణ చేపట్టాలి.



**ఓజిలి(సూర్య):** ఓజిలి మండల తాహసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లతో ఆర్డీవో చంద్రముని సమావేశమును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో సవరణ కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలని సూళ్లూరుపేట ఆర్డిఓ చంద్రముని అన్నారు. బిఎల్వోలు తమకు నిర్దేశించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితాలో గ్రామంలో లేని ఓటర్లు, చనిపోయిన ఓటర్లు తీసివేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో బిఎల్వోలు ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి తుది జాబితాను తయారు చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ మార్పులు కార్యక్రమంలో బిఎల్వోలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యాలయంలోని వీఆర్వోల వద్ద ఓటర్ల జాబితాలను పరిశీలించి సూచనలు సలహాలు చేశారు. నూతనంగా 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓట్లను నమోదు చేయాలని బిఎల్వోలను ఆదేశించారు. యువతీ యువకులు కొత్త ఓట్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కృష్ణపట్నం పోర్టు నుంచి బెంగళూరుకు వెళ్తున్న సాగరమాలా రోడ్డు బాధితులైన కురుగొండ గ్రామ రైతులతో ఆర్డిఓ చంద్రముని మాట్లాడారు. రైతులు నుంచి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివరామ సుబ్బయ్య, డిప్యూటీ తాసిల్దార్ సాయి ప్రియాంక, వీఆర్వోలు, బీఎల్ఓలు తదితరులు ఉన్నారు.

### వర్షాలు తగ్గినాయి.... ఉన్న సాగునీరు క్రమ పద్ధతిగా వాడండి.

### రైతులకు వ్యవసాయ శాఖ సలహా.



**ముత్తుకూరు నవంబర్ 24( మేజర్ న్యూస్)** ఈ సంవత్సరం వర్షాలు తగ్గినాయి... సోమశిల ప్రాజెక్టు నుండి విడుదలైన సాగునీరును క్రమ పద్ధతిలో రైతులు వాడుకోవాలని ఈ నేపథ్యంలో స్వల్పకాలిక వరి పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సలహా ఇచ్చింది. శుక్రవారం తాళ్లపూడి రైతు భరోసా కేంద్రం నందు జల వనరుల కేంద్రం, వ్యవసాయ శాఖ, ఆత్మ ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో సాగునీటి వాడకం ప్రధాన అంశంగా తెలియజేస్తూ మామిడిపూడి, తాళ్లపూడి రైతులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ దొరసానమ్మ, స్థానిక అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి , రైతు శిక్షణా కేంద్రం ఏవోలు శ్రీనివాస చక్రవర్తి, గీతా కుమారి, పంచాయతీ పాలకవర్గం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ దొరసానమ్మ మాట్లాడారు. రైతులు ప్రభుత్వం చెప్పినట్టుగా వరి పంటలు సాగు చేయాలన్నారు. రసాయనిక ఎరువులు తగ్గించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం వ్యవసాయ శాఖ సహాయకులు శ్రీనివాసులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నెం.1గా నెల్లూరు రూరల్ నియోజకవర్గం - ఎంపి ఆదాల





### నియోజకవర్గం అభివృద్ధికి రూ. 50 కోట్లు నిధులు మంజూరు౨ ఎంపి ఆదాల

### 23వ డివిజన్లో గడప గడపకు మన ప్రభుత్వం

### ఎంపి ఆదాలకు అపూర్వ స్వాగతం

### - జోరు వానలా పూల వర్షం

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ నియోజకవర్గంను అన్ని విధాల అభివృద్ధి చేసి జిల్లాలో నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 23వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి డివిజన్ ప్రజలు అపూర్వ ఘన స్వాగతం పలికారు. జోరు వానను తలపించేలా పూల వర్షాన్ని కురిపించి తమ అభిమాన నాయకునిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డిలతో కలసి గడపగడపకు చేరుకొని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను క్షుణ్ణంగా వివరించారు. తదనంతరం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో చర్చించి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ. 50 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. రానున్న రెండు మూడు మాసాలలో 23వ డివిజన్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మరో నాలుగు కోట్ల రూపాయల వరకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రతి సచివాలయానికి రూ. 70 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని , ఆ నిధులతో అభివృద్ధి పనులు వివిధ స్థాయిలో జరుగుతున్నాయని, ఇవి కాకుండా మరో కేంద్ర ప్రభుత్వం నుండి 10 కోట్ల రూపాయలు నిధులను కూడా ఖర్చు చేసి నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ఎంపీ ల్యాండ్స్ ద్వారా 10 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఆ నిధులను కూడా నియోజకవర్గం అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలను ఎక్కడ లోపం లేకుండా అమలపరుస్తూ మరోవైపు అభివృద్ధిలో కూడా నెల్లూరు రూరల్ నియోజకవర్గంను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేయుచున్న తనను ప్రజలు ఆశీర్వదించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జున రెడ్డి, కార్పొరేటర్లు మొయిల్లా గౌరీ, తాళ్లూరు అవినాష్, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, నెల్లూరు మదనమోహన్ రెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, మంగళ పూడి శ్రీకాంత్ రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు టీవీఎస్ కమల్, బెజవాడ మేఘనాథ్ సింగ్, మోయల్ల సురేష్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, ఉడత మురళి యాదవ్ నీళ్ల సునీల్ యాదవ్ ఇసనాక సురేంద్ర రెడ్డి, షేక్ నవాబ్ జాన్, సిహెచ్ సూరిబాబు, తురక సూరిబాబు, పాలకీర్తి రవికుమార్, కొండ సాయి రెడ్డి, పుల్లూరు చంద్రమౌళి, అలగర ప్రభాకర్ సరిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 28 న వ్యాపార అభివృద్ధి పై వర్క్ షాప్






### - ఔత్సాహిక వ్యాపారులకు సదవకాశం

### - ఆంధ్ర ప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఈసీ మెంబర్లు

**నెల్లూరు ,మేజర్ న్యూస్** వ్యాపార అభివృద్ధిపై ఈనెల 28న సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఈసీ నెంబర్ ఏవీఎస్ కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఆరోజు ఉదయం నగరంలోని మినర్వా గ్రాండ్ హొటల్లో ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం నగరంలోని మాగుంట లేఔట్ లో ఉన్న చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ నెల్లూరు విభాగ చైర్మన్ యలమూరి రంగయ్య నాయుడు ఆధ్వర్యంలో ఈ సదస్సు చేపట్టేమన్నారు. ఆధునిక సాంకేతిక వ్యవస్థ కు అనుగుణంగా మాధ్యమాల్లో ప్రకటనలు చేయడం ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే అంశంపై ప్రత్యేక సాంకేతిక నిపుణుల చే ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు చిన్న, మధ్యతరగతి వ్యాపారులు, నిర్వాహకులు, ఔత్సాహిక వ్యాపారులు, కుటీర పరిశ్రమల నిర్వాహకులు పాల్గొనే అవకాశం ఉన్నట్లు వివరించారు. ఇందులో పాల్గొనేందుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆసక్తి గలవారు ఈనెల 27 తేదీ లోపు ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమేష్ బాబును సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాల కోసం 93999,99990,- ను సంప్రదించాలని తెలిపారు. వర్క్ షాప్ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని, శిక్షణకు హాజరయ్యేవారు తప్పనిసరిగా లాప్టాప్ తో రావాలని సూచించారు.

# విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె.శివ ప్రసాద్ రెడ్డి నెల్లూరు విద్యుత్ భవన్ లోని స్కాడ సమావేశ మందిరంలో కావలి డివిజన్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూ సమావేశానికి కార్పొరేట్ ఆఫీస్ తిరుపతి చీఫ్ జనరల్ మేనేజర్ కోటశేఖర్ రాజ ధర్మజ్ఞాని పాల్గొన్నారు. ఈ రివ్యూ సమావేశం కు సంబంధించి డైరెక్టర్ గారు మాట్లాడుతూ ఏపీఎస్పీడిసియల్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జీఐఎస్ సర్వే(వ్యవసాయ విద్యుత్ సర్వీస్ ల ట్రాన్స్ఫార్మర్స్ మరియు లైన్స్ ను, సర్వీసు లను జియో ట్యాగింగ్ చేయడం )త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. కావలి డివిజన్ లోని కొన్ని సెక్షన్స్ వెనుకబడి ఉన్నాయని వారు వెంటనే పూర్తి చేయాలని అందరు కలిసికట్టుగా సమిష్టి కృషి తో చేస్తే ఫలితాలు బాగుంటాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండింగ్ వి.విజయన్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శ్రీ శేషాద్రి బాలచంద్ర , కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎస్.బెనర్జీ, మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ కృష్ణమోహన్,రవి చంద్ర, శంకరయ్య, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ బొబ్బిలి సురేఖ, అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ విజయ లక్ష్మి పాల్గొన్నారు

# అసాధారణ కాన్పు సాధారణ కాన్పును చేసిన న 108 సిబ్బంది



**తిరుపతి జిల్లా ఓజిలి సూర్య మేజర్ న్యూస్** మార్గ మధ్య లో నిండు గర్భిణీ కి నాయుడుపేట 108 సిబ్బంది అసాధారణ కాన్పును సాధారణ కాన్పుచేసి పండంటి మగ బిడ్డకు పురుడుపోసిన సంఘటన శుక్రవారం జరిగింది. నాయుడుపేట 108 సిబ్బంది ఓజిలి మండలం కుందాం గ్రామం రాజుపాలెం గిరిజన కాలనీకి చెందిన బండి.సింధు 2వ కాన్పు నొప్పులు ఎక్కువ అవడంతో శుక్రవారం మధ్యాహ్నం 2గంటల కు108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు.నాయుడుపేట 108 అంబులెన్స్ సిబ్బంది ఈ ఏం టి బల్లి.కిరణ్ కుమార్ , పై ల ట్ పల్లం. సతీష్ హుటాహుటిన బయలుదేరి కుందాం కు చేరుకుని నిండు గర్భిణీ ని అంబులెన్స్ లోకి తరలించి గుడూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో కాన్పు నొప్పులు ఎక్కువ అవడంతో అంబులెన్స్ లోనే ఆన్లైన్ డాక్టర్ మహేశ్వరి సలహాలు ఆన్లైన్ లో తీసుకుంటూ బిడ్డ మెడకు జరాయువు చుట్టుకొని ఉండడంతో తల వచ్చి ఆగిపోవడం తో ఆన్లైన్ డాక్టర్ మహేశ్వరి సలహాలతో బిడ్డ ను పూర్తిగా డెలివరీ చేశారు.ఈ కష్ట తరమైన కాన్పును 108 అంబులెన్స్ లొనే ఈ ఎం టి బల్లి కిరణ్ కుమార్ చాక చక్యం గా పూర్తి స్థాయి డెలివరీ చేసి బిడ్డకు నియోనేటల్ కేర్ ఇవ్వడంతో బిడ్డ ఏడవడం మొదలు పెట్టింది. బిడ్డ ఎడవడంతో ఒక్కసారిగా తల్లి ముఖములో చిరునవ్వు వచ్చింది. పండంటి మగ బిడ్డ పురుడు పోసుకుంది.తల్లి బిడ్డా క్షేమంగా ఉండడంతో తల్లి బిడ్డను 108 లో తరలించి గుడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.వీరి కుటుంబ సభ్యులు కూడా ఒక్కసారిగా ఆనందపడ్డారు. 108 సిబ్బంది అంబులెన్స్ లొనే పురుడు పోయడం తో నాయుడుపేట 108 సిబ్బంది ని సింధు కుటుంబసభ్యులు అభినందించారు.ఈ విషయం తెలుసుకొని కష్ట తరమైన కాన్పును సాధారణ కాన్పు చేసి పండంటి మగ బిడ్డను ఎంతో చాకచక్యంగా డెలివరీ చేసినందుకు గాను తిరుపతిజిల్లా108 అంబులెన్సు ల నిర్వాహణా జోనల్ మేనేజర్ రాకేష్,ఆపరేషన్ ల్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసులు108 అంబులెన్సు సిబ్బంది ని అభినందించారు.